RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 69 పేజీలు - 04 వెల - 04/- బుధవారం 18 డిసెంబర్ 2024

# ఇంటర్ బోర్డు ఛైర్మన్‌గా నారా లోకేష్

**ఏపీ ఇంటర్మీడియట్ బోర్డుకు కొత్త రూపు**

**పలు కీలక మార్పులు చేస్తూ నిర్ణయం**

**మండలిని పునర్ వ్యవస్థీకరిస్తూ నిర్ణయం**

**ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ రాష్ట్ర సర్కార్**



అమరావతి,ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 17: ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యా మండలిని పునర్ వ్యవస్థీకరిస్తూ ఏపీ రాష్ట్ర సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటర్ బోర్డుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఛైర్మన్‌గా, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వైస్ ఛైర్మన్‌గా ఉండనున్నారు. మిగతాది 2లో...

# బియ్యం బొక్కిన వారిని వదలబోం

**పేర్ని నాని నీతులు మాని సమాధానం చెప్పాలి**

**మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరిక**




ఆంధ్ర ప్రగతి, అమరావతి, డిసెంబర్ 17: పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కిన ఏ ఒక్కర్నీ వదలబోమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మంగళారం మీడియాతో మాట్లాడుతూ.. నీతులు చెప్పే మాజీ మంత్రి పేర్ని నాని బియ్యం కుంభకోణంపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రూ.90 లక్షల విలువైన బియ్యం మాయం చేసి పారిపోయారని విరుచుకుపడ్డారు. మిగతాది 2లో...



## వక్ఫ్ బోర్డు చైర్మన్ గా అబ్దుల్ అజీజ్..!

- అజీజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న బోర్డు సభ్యులు.
- అబ్దుల్ అజీజ్ ను చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం జీవో విడుదల.
- వేగంగా బోర్డు ఏర్పాటు ప్రక్రియ పూర్తిచేసిన మంత్రి ఫరూక్.

2లో

# మన వైద్యుల సేవలు మరువలేం

## ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- ప్రపంచ వ్యాప్తం మన డాక్టర్లకు గుర్తింపు
- ఆరోగ్య వంత సమాజం కోసం చేస్తున్నకృషి మరువలేం
- భారతీయ మహిళలు అన్ని రంగాలో పురోగమిస్తున్నారు
- యువ వైద్యులు అత్యుత్తమ సేవలందించాలి
- మంగళగిరి ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము





మంగళగిరి,ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 17: ప్రతీ రోగికీ సేవలందించాలని, ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఎంబీబీఎస్ విద్యార్థులు డిగ్రీ పట్టాలు అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడుతూ 'యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు ఉన్నారు. మన భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలి. ఎయిమ్స్ మొదటి బ్యాచ్ గా మీరందరూ గుర్తుంటారు. దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలి. పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలి. ప్రతీరోజూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలి. యోగాసనాలు, ప్రాణాయామాలు.. ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడతాయి. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలని అన్నారు. 'మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ తో అందరికీ ఉపయోగపడే సేవలు వైద్యులు అందించాలి. ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయం. మిగతాది 2లో...

# ఏపీలో డోలీల మోతకు చెక్ పెట్టేందుకు పవన్ ప్రయత్నాలు

## గిరిజన గ్రామాలకు కూడా పక్కా తారు రోడ్లు కేటాయింపు



అమరావతి,ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 17: చంద్రయాన్ ప్రయోగం విజయవంతంగా పూర్తి చేసిన దేశంగా భారత్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అదే సమయంలో మారుమూల గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సేవలు లేని దేశంగా కూడా విమర్శలు ఎదుర్కొంటోంది. ఆ కోవలోనే ఆంధ్రప్రద్శే లోని గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల కోసం డోలీలే గిరిజనులకు గతి. అయితే, గిరిజనులకు ఆ దుస్థితి తప్పించేందుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నడుం బిగించారు.ఏపీలో డోలీల మోతకు చెల్లుచీటీ పాడేందుకు పవన్ ప్రయత్నాలు మొదలుబెట్టారు

# విజయసాయిరెడ్డికి డీఎన్ఏ టెస్ట్ నిర్వహించండి..

**నా బిడ్డకు తండ్రి ఎవరో తేల్చండి: మదన్ మోహన్**

**లోకేశ్ ను కలిసిన శాంతి భర్త మోహన్**

**తన భార్యను లోబరుచుకుని విజయసాయి భూములు కొల్లగొట్టారన్న మోహన్**


**తన భార్యతో మగబిడ్డను కన్నారని ఆరోపణ**

2లో




# జమిలీపై భగ్గుమన్న విపక్ష ఇండియా కూటమి

## లోక్ సభలో జమిలీ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రం జెపిసికి పంపాలని నిర్ణయం



- బిల్లును వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్
- జెపిసి పంపాలంటున్న విపక్ష పార్టీలు
- బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన తెలుగుదేశం పార్టీ
- జెపిసికి పంపేందుకు అధికార పక్షం అంగీకారం
- లోక్ సభలో డివిజన్ కు పట్టుపట్టిన విపక్షాలు
- అంగీకరించిన స్పీకర్ .. ఎలక్ట్రానిల్ ఓటింగ్ ప్రారంభం
- జెపిసి కోసం జైకొట్టిన 269 మంది సభ్యులు
- వ్యతిరేకగా ఓటేసిన 198 మంది

2లో

## పేర్ని జయసుధ గోడౌన్ లో 3 వేల బస్తాలు కాదు...

# 4,840 బస్తాలు మాయం: మంత్రి నాదెండ్ల

**అక్రమార్కులను వదిలేది లేదన్న మంత్రి నాదెండ్ల**



అమరావతిఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 17: వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని భార్య పేర్ని జయసుధ యజమానిగా ఉన్న జేఎస్ గోడౌన్ లో రేషన్ బియ్యం మాయం ఘటనలో పోలీస్, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖలు లోతుగా విచారణ జరుపుతున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహారం శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ప్రజలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని దారి మళ్లించి ఆధారాలను నాశనం చేయాలని చూస్తున్నారని తెలిపారు. మాయమైన బియ్యానికి డబ్బు కడితే సరిపోతుందని అనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. మిగతాది 2లో...

# జమిలీపై భగ్గుమన్న విపక్ష ఇండియా కూటమి

న్యూఢిల్లీ ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 17:

దేశంలో ఒకేసారి జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన బిల్లుల్ని కేంద్రం ఇవాళ పార్లమెంట్ లో ప్రవేశపెట్టింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఇవాళ జమిలి ఎన్నికలకు సంబంధంచిన రాజ్యాంగ సవరణ బిల్లుల్ని లోక్ సభలో ప్రవేశపెట్టారు. దీనిపై ఆయన మాట్లాడుతూ, "జమిలి ఎన్నికల నిర్వహణ అంశం కొత్తది కాదు. 1983 నుంచి ఈ తరహా ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ ఉంది. దీనివల్ల రాష్ట్రాల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదు. రాజ్యాంగ మౌలిక స్వరూపానికి ఇది వ్యతిరేకం కాదు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం కాదు. స్వీడన్, జర్మనీ వంటి దేశాల్లోనూ జమిలి ఎన్నికలు జరుగుతున్నాయి. రాజకీయ కోణంలోనే ప్రతిపక్షాలు ఆలోచిస్తున్నాయి అని అన్నారు. పార్లమెంట్ లో 'ఒక దేశం, ఒక ఎన్నికల బిల్లు భారత ప్రజాస్వామ్యం ఎన్నికల చైతన్యంతో వృద్ధి చెందుతుందని, తరచుగా జరిగే ఎన్నికల స్థానంలో మరింత సమర్థవంతమైన వ్యవస్థ తీసుకొస్తుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి చెప్పారు.
దీనిపై విపక్ష ఇండియా కూటమి భగ్గుమంది. వెంటనే బిల్లులు వెనక్కి తీసుకోవాలని కేంద్రాన్ని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. దీనికి హోం మంత్రి అమిత్ షా సమాధానం ఇస్తూ, ఈ బిల్లును జేపీసీకి పంపడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.. కేబినెట్ సమావేశంలో మోదీ స్వయంగా ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని వెల్లడించారు.
ఈ బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ సహా ఇండియా కూటమిలోని విపక్షాలు డిమాండ్ చేశాయి.. కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ, తమిళనాడు నుంచి డీఎంకే ఎంపీ టిఆర్ బాలు దీనిపై



ఘాటుగా స్పందించారు. ఈ బిల్లును జెపిసికి పంపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి.
జెపిసికి పంపే విషయంలో డివిజన్ కోసం విపక్షాలు పట్టు బట్టాయి.. దీనికి లోక్ సభ ఓం బిర్లా అంగీకారం తెలిపారు.. ఆ వెంటనే ఎలక్ట్రానిక్ ఓటింగ్ నిర్వహించారు.. జెపిసికి పంపేందుకు అనుకూలంగా 269 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 198 మంది సభ్యులు ఓటు వేశారు.

"జమిలి బిల్లు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధం. దీన్ని కేంద్రం తక్షణమే ఉపసంహరించుకోవాలి"
– కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ
"రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు ఈ బిల్లుతో బిడ్ వేస్తున్నారు. జమిలి ఎన్నికలు నియంతృత్వానికి దారితీస్తాయి"
–ఎస్పీ నేత ధర్మేంద్రయాదవ్
"జమిలి ఎన్నికలంటే రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమే. ఇది ప్రజాస్వామ్యానికి వైరస్ లాంటిది. ప్రస్తుతం మనకు కావాల్సింది జమిలి ఎన్నికలు కాదు.. ఎన్నికల సంస్కరణలు. గతంలో ఎన్‌జేఏసీ (నేషనల్ జ్యుడీషియల్ అపాయింట్మెంట్స్ కమిషన్) బిల్లును కూడా ఇలాగే చర్చ లేకుండా ఆమోదించుకున్నారు. ఆ తర్వాత మౌలిక స్వరూపానికి ఎన్జేఏసీ విరుద్ధమని సుప్రీంకోర్టు దాన్ని కొట్టేసింది. జమిలి ఎన్నికల చట్టం వస్తే దానికీ అదే పరిస్థితి ఎదురవుతుంది"
– టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ
"జమిలి ఎన్నికలు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధం. ఇవి అధ్యక్ష తరహా పాలనకు దారితీస్తాయి. ప్రాంతీయ పార్టీలను దెబ్బతీస్తాయి"
– మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ
"ఇది రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమే. జమిలి ఎన్నికల బిల్లును జేపీసీ పంపాలి. లేదా దీన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి"
– ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియ సూలే
"ప్రతిపక్షాలకు సంస్కరణలంటే అలర్జీ. అందుకే దీన్ని వ్యతిరేకిస్తోంది. జమిలి బిల్లుకు మేం పూర్తిగా మద్దతిస్తున్నాం"
– శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే

### బిల్లుకు టిడిపి మద్దతు

మరోవైపు ఎన్డీయే మిత్రపక్షమైన టీడీపీ ఎంపీ, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ జమిలి ఎన్నికల బిల్లుల్ని బేషరతుగా సమర్థిస్తున్నట్లు లోక్ సభలో ప్రకటించారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని, వికసిత్ ఆంధ్ర 2047 ప్రణాళిక తెచ్చారని, సహకార సమాఖ్య వ్యవస్థకు మద్దతునిస్తున్నారని పెమ్మసాని తెలిపారు. 2019 లోక్ సభ ఎన్నికలకే 6 వేల కోట్లు ఖర్చయిందని ఈసీ చెప్పిందన్నారు. లా కమిషన్, నీతి ఆయోగ్ రిపోర్టులు సైతం జమిలి ఎన్నికలతో ప్రయోజనం ఉంటుందని చెప్పాయన్నారు. అన్ని పార్టీలు కలిపి ఎన్నికల కోసం లక్ష కోట్లు ఖర్చుపెడుతున్నాయన్నారు. జమిలి జరిగితే ఖర్చు భారీగా తగ్గుతుందన్నారు.

# మన వైద్యుల సేవలు మరువలేం




(మొదటి పేజీ తరువాయి)
ప్రపంచ పటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివి. ప్రతి రోగికీ సేవలందించాలన్నారు. ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నా. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌కు ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఎయిమ్స్ మంగళగిరికి 10 ఎకరాల భూమి ఇస్తాము. దేశంలో ఏ ఎయిమ్స్ కు కూడా ఇలాంటి భూమి లేదు. అమరావతి భారతదేశపు భవిష్యత్ సిటీ. మంగళగిరి ఎయిమ్స్ భారతదేశంలోనే నంబర్ 1 అవుతుందని నా నమ్మకం. 960 బెడ్లతో, రూ.1618 కోట్లు ఖర్చుతో సిద్ధమైన ఆసుపత్రి.. మంగళగిరి ఎయిమ్స్ సొంతం' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ద్రౌపది ముర్మును ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఒక ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చి రాష్ట్రపతి కావడం ఆవిడ సాధించిన విజయంగా ఆయన పేర్కొన్నారు. కష్టపడితే ఈ ప్రపంచంలో సాధించలేనిది ఏదీలేదు అనడానికి ఆమె జీవితం ఒక ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రకమంలో పాల్గొన్న విద్యార్థులను చూసి.. 'అవకాశం ఉంటే నాకు ఇక్కడ చదువుకోవాలని ఉంది' అంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో ఎయిమ్స్ మంగళగిరికి ఎలాంటి మౌలిక సదుపాయాల లోటు ఉండనివ్వం. కొలనుకొండ లో రీసెర్చ్ సెంటర్, ఐఐటీతో అనుసంధానించాలనుకుంటున్నామన్నారు. మెడికల్ అనేది ఇప్పుడు మెడ్ టెక్ గా మారిపోయిందని చంద్రబాబు అన్నారు. అంతకుముందు మంగళగిరి ఎయిమ్స్‌లో నిర్వహించనున్న స్నాతకోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేశారు. విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్టుకు విచ్చేసిన రాష్ట్రపతికి కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు.

# బియ్యం బొక్కిన వారిని వదలబోం

(మొదటి పేజీ తరువాయి)
పోయిన బియ్యానికి డబ్బులు చెల్లిస్తామని తన దోపిడీని ఒప్పుకున్నారన్నారు. గత ఐదేళ్ల పాలనలో లక్షల టన్నుల బియ్యాన్ని వైసీపీ మాఫియా బొక్కేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీ ఒక దొంగల పార్టీ... వాళ్ల నాయకుడో గజదొంగ అంటూ వ్యాఖ్యలు చేశారు. తండ్రి కొడుకులు బందరు యువతను గంజాయి మత్తులో నెట్టారన్నారు. అవినీతి కోసం ఇంట్లో మహిళల్ని కూడా రోడ్డుకీడ్చడం దుర్మార్గమన్నారు. బియ్యం కుంభకోణంలో పేర్ని నాని అడ్డంగా బుక్కయ్యాడని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. కాగా.. మచిలీపట్నం గోదాంలో బియ్యం మాయం కేసులో పోలీస్, పౌరసరఫరాల శాఖల్లో కదలిక వచ్చింది. వారం రోజులుగా అజ్ఞాతంలోకి మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబ ఉంది. వారిపై పోలీసులు లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు. సోమవారం సాయంత్రం అజ్ఞాతం నుంచి పేర్ని నాని బయటకొచ్చారు. ఇంకా పేర్ని నాని సతీమణి జయసుధ అజ్ఞాతం వీడలేదు. గోడౌన్లు ఆమె పేరుతో ఉండటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. రేషన్ బియ్యం అమ్ముకున్న పేర్ని నాని అవినీతి కారణంగా ఆయన భార్య జయసుధకు తిప్పలు తప్పడం లేదు. మచిలీపట్నం జిల్లా కోర్టు, ఏపీ హైకోర్టుల్లో ముందస్తు బెయిల్ కోసం పేర్నినాని పిటీషన్లు దాఖలు చేశారు. కోర్టు నిర్ణయం వెలువడే వరకు అజ్ఞాతంలోనే భార్యను పేర్ని నాని ఉంచారు. నాలుగు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నప్పటికీ.. వారి ఆచూకీ కొనుగొనడంలో కృష్ణా పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. కొంతమంది అధికారులు, టీడీపీ నేతలు పేర్ని నానికి సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఈ కేసును ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది.

# విజయసాయిరెడ్డికి డీఎన్ఏ టెస్ట్ నిర్వహించండి.

(మొదటి పేజీ తరువాయి)
వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన భార్యను లోబరుచుకుని విశాఖపట్నంలో రూ. 1,500 కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని, ఆయన అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలపై పోరాడుతున్నందుకు తనను ఇటీవల హైదరాబాద్ నుంచి కోల్ కతాకు బదిలీ చేయించారని సస్పెన్షన్ కు గురైన దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ ఆవేదన వ్యక్తంచేశారు.
ఉండవల్లి నివాసంలో ప్రజాదర్బార్ కు విచ్చేసిన మదన్ మోహన్... మంత్రి లోకేశ్ ను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు.
విజయసాయి రెడ్డి, అడ్వొకేట్ సుభాష్ కలసి తన భార్య శాంతిని లోబరుచుకుని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పెద్ద ఎత్తున భూములు కొల్లగొట్టారని చెప్పారు. 2022-23 మధ్య కాలంలో తనను ఏమార్చి అమెరికా పంపిన విజయసాయి... నా భార్య శాంతితో రహస్యంగా సహజీవనం చేసి మగబిడ్డను కన్నారని తెలిపారు. తనకు న్యాయం చేయాల్సిందిగా రాష్ట్రపతి, ప్రధాని కార్యాలయాలతో పాటు రాష్ట్ర హోంమంత్రి, డీజీపీలను కలిసి విన్నవించానని తెలిపారు. ఇప్పటివరకు తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.
విజయసాయిరెడ్డికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి శాంతికి కలిగిన బిడ్డకు తండ్రి ఎవరో తేల్చాలని లోకేశ్ ను కోరారు. గత ప్రభుత్వ హయాంలో శాంతి అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేసిన కాలంలో రూ. 20 కోట్లకు పైగా అక్రమాస్తులు సంపాదించిందని చెప్పారు. కుంచనపల్లిలో రూ. 4 కోట్ల విలువైన విల్లా, జగన్ ఇంటి సమీపంలో రూ. 3 కోట్ల విలువైన ఇల్లు, విశాఖ సాగర్ నగర్ లో ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తోపాటు ఆమెకు విలాసవంతమైన కార్లు ఉన్నాయని తెలిపారు.
విశాఖలో విజయసాయి, సుభాష్, తన భార్య శాంతి కలిసి కొట్టేసిన రూ. 1500 కోట్ల భూములపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లోకేశ్ ను కోరారు. విజయసాయి కుట్రతో కోల్ కతా బదిలీ అయిన తనను తిరిగి హైదరాబాద్ కు ట్రాన్స్ ఫర్ చేయించాలని విన్నవించారు. మదన్ విన్నపం పట్ల లోకేశ్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## భారత్ - అర్మేనియా దేశాల మధ్య
# దౌత్య సంబంధం బలోపేతం చేద్దాం.!

**-లోక్ సభలో స్పీకర్ తో పాటు ఇరు దేశాల మధ్య చర్చల్లో పాల్గొనడం సంతోషం.**
**-నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 17:
భారతదేశం – అర్మేనియా దేశాల మధ్య దౌత్య సంబంధం బలోపేతం కోసం కృషి చేద్దాం అని, భారత్ – అర్మేనియా దేశాల మధ్య చర్చల్లో లోక్ సభ స్పీకర్ తో పాల్గొనడం సంతోషంగా ఉందని నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
మంగళవారం ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం ప్రకాష్ బిర్లా అధ్యక్షతన భారతదేశం– అర్మేనియా మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో హాజరయ్యే అవకాశం నాకు లభించిందని బైరెడ్డి శబరి చెప్పారు.దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవడం, వివిధ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడం, పరస్పరవృద్ధి, అభివృద్ధికి అవకాశాలను అన్వేషించడంపై చర్చలు దృష్టి సారించాయని, ప్రపంచం, ప్రాంతీయ సమస్యలపై భాగస్వామ్య విలువలు, సహకారానికి నిబద్ధతను నొక్కిచెబుతూ, సంభాషణను పెంపొందించడానికి, ఆలోచనలను మార్పిడి చేయడానికి, రెండు దేశాల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి ఈ సమావేశం ఒక వేదికగా పనిచేస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# వక్ఫ్ బోర్డు చైర్మన్ గా అబ్దుల్ అజీజ్..!

**-అజీజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న బోర్డు సభ్యులు.**
**-అబ్దుల్ అజీజ్ ను చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం జీవో విడుదల.**
**-వేగంగా బోర్డు ఏర్పాటు ప్రక్రియ పూర్తిచేసిన మంత్రి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 17:
ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా నెల్లూరుకు చెందిన మాజీ మేయర్, టీడీపీ నాయకుడు అబ్దుల్ అజీజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ప్రభుత్వం చేత నియమించబడిన వక్ఫ్ బోర్డు సభ్యుల మొదటి సమావేశం జరిగింది. బోర్డు సభ్యుల మొదటి సమావేశంలోనే చైర్మన్ గా అబ్దుల్ అజీజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వక్ఫ్ బోర్డ్ ఏర్పాటు ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేస్తామని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగానే మంత్రి ఫరూక్ నేతృత్వంలో వక్ఫ్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేశారు.లిగత ప్రభుత్వ హయాంలో జారీ కాబడిన మైనారిటీ సంక్షేమ శాఖ వక్ఫ్ బోర్డు జీవో -47 ను ఉపసంహరిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ జీవో–75 విడుదల చేసిన విషయం విధితమే. 21.10.2023 న అప్పటి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఏర్పాటు కోసం నామినేట్ చేయబడ్డ సభ్యుల నియామకాల తీరుపై కొందరు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎంపిక ప్రక్రియను నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ, వివిధ రకాల న్యాయపరమైన సమస్యల తలెత్తిన కారణంగా అప్పటి నుంచి వక్ఫ్ బోర్డులో పరిపాలన శూన్యత ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా దృష్టి సారించడం, రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌నేత్రుత్వంలో కార్యాచరణ చర్యలు వేగవంతం చేయడం జరిగింది. ఇందులో భాగంగా కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పదమైన జీవోను రద్దు చేస్తూ నూతనంగా జీవో నెంబర్ 75 ను ప్రభుత్వం జారీ చేసింది. తదనంతరం వక్ఫ్ బోర్డు సభ్యులను నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం నియమించడం జరిగింది. బోర్డు సభ్యుల మొదటి సమావేశం వక్ఫ్ బోర్డు కార్యాలయంలో జరిగింది. నిబంధనలకు అనుగుణంగా బోర్డు సభ్యులందరూ వారిలోని సహచర సభ్యుడిని చైర్మన్ గా ఎన్నుకోవాల్సి ఉంటుంది. అందుకు అనుగుణంగా అబ్దుల్ అజీజ్ ను చైర్మన్ గా బోర్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోర్డు సభ్యుల నిర్ణయం మేరకు అబ్దుల్ అజీజ్ ను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం జీవో చేసింది.వక్ఫ్ ఆస్తుల నిర్వహణ మరియు పరిరక్షణ, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని,గత కొద్ది నెలలుగా వక్ఫ్ బోర్డు లో నిలిచిపోయిన పరిపాలన శూన్యత పై దృష్టి సారించి చర్యలు చేపట్టి, నియమ నిబంధనలకు అనుగుణంగా వక్ఫ్ బోర్డు ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేసినట్లు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని అక్రాంతమైన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకోవడం, ఉన్న భూములను పరిరక్షించుకోవడం పై కొత్త బోర్డు కు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన బాధ్యతలు అప్పజెప్పినట్లు మంత్రి తెలిపారు.

# ఇంటర్ బోర్డు ఛైర్మన్‌గా నారా లోకేష్

(మొదటి పేజీ తరువాయి)
ఇక బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యులుగా కళాశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, పాఠశాల విద్య, సాంకేతిక విద్య ఉపాధి–శిక్షణ శాఖ, తెలుగు అకాడమీ డైరెక్టర్లు, సెకండరీ విద్య బోర్డు కార్యదర్శి, సార్వత్రిక విద్యా పీఠం కార్యదర్శులు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌ను రాష్ట్ర సర్కార్ నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి బోర్డు కన్వీనర్‌గా కొనసాగుతారు. ఆంధ్ర, ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, కేజీబీవీ, రెసిడెన్షియల్ కళాశాలలు, ఆదర్శ పాఠశాల, నారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లను ఇంటర్ బోర్డు నామినేటెడ్ సభ్యులుగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

# పేర్ని జయసుధ గోడౌన్ లో 3 వేల బస్తాలు కాదు... 4,840 బస్తాలు మాయం: మంత్రి నాదెండ్ల

(మొదటి పేజీ తరువాయి)
పేర్ని జయసుధ పేరిట ఉన్న గోడౌన్ లో 3 వేల బస్తాలు కాదు... 4840 బస్తాలు మాయం అయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వంలో బాధ్యత కలిగిన పదవిలో ఉండి... ప్రజలు అప్పగించిన బాధ్యత ఎంత దారుణంగా నిర్వర్తించారో సాక్ష్యాధారాలతో ప్రజల ముందుపెడతామని అన్నారు.కాకినాడ పోర్టులోని ఎంవీ స్టెల్లా నౌక వ్యవహారం ఏపీ హైకోర్టుకు చేరింది. పారా బాయిల్డ్ రైస్‌ను కాకినాడ పోర్టులోని స్టెల్లా నౌకలో లోడ్ చేసేందుకు అనుమతి ఇచ్చేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పలువురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం.. దీనిపై పూర్తి వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. బియ్యం రవాణా చేసేందుకు అనుమతులు ఉన్నాయా?అని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. నౌకలో బియ్యం లోడ్ చేయకుండా అడ్డుకునేందుకు ప్రభుత్వానికి ఉన్న అధికారాలు ఏమిటని ధర్మాసనం అడిగింది. తమ బియ్యాన్ని నౌకలో లోడ్ చేయకుండా అడ్డుకుంటున్నారని చిత్ర, యాగ్రీ ఎక్స్‌పోర్ట్, పద్మశ్రీ రైస్‌మిల్, సూర్యశ్రీ రైస్‌మిల్ యజమానులు భాస్కరరెడ్డి, గంగిరెడ్డి, విశ్వనాథరెడ్డిలు హైకోర్టులో పిటిషన్లు వేశారు. వివరాలు సమర్పించేందుకు సమయం కావాలని అడిషనల్ అడ్వొకేట్ జనరల్ న్యాయస్థానాన్ని కోరారు. ఏఏజీ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం తదుపరి విచారణను ఈనెల 19కి వాయిదా వేసింది.
మరోవైపు స్టెల్లా నౌక వ్యవహారంపై పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 18 డిసెంబర్ 2024

# రహదారుల భద్రతా ప్రమాణాలకు పటిష్ట చర్యలు

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.






ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 17:
జిల్లాలో రహదారుల భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, డిటిసి ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటూ ప్రమాదాలను అరికట్టి ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత రోడ్డు భద్రత సమీక్ష సమావేశంలో సూచించిన అజెండా అంశాలకు తీసుకున్న చర్యల నివేదికలు సంతృప్తికరంగా లేవని కలెక్టర్ స్పష్టం చేస్తూ వచ్చే సమావేశానికి పూర్తిస్థాయి చర్యలు తీసుకొని ఖచ్చితమైన భద్రతా ప్రమాణాల ఏర్పాట్లు చేసినట్లు నివేదికలు ఇవ్వాలన్నారు. నంద్యాల పట్టణంలో గుర్తించిన 23 బ్లాక్ స్పాట్లో ఎలాంటి చర్యలు చేపట్టారని కలెక్టర్ ఆరా తీశారు. శాంతిరాం మెడికల్ కాలేజీ, చాబోలు, కుందు బ్రిడ్జి, బొగ్గులైన్ తదితర బ్లాక్ స్పాట్ లలో అవసరమైన స్పీడ్ బ్రేకర్లు, ఎలిమినేషన్, గుర్తింపు సూచికల బోర్డులు, జిగ్ జాగ్ బారికేడింగ్ తదితర పనులు చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బొమ్మల సత్రం నుండి నూనెపల్లె బ్రిడ్జి వరకు 2.4 కిలోమీటర్ల రోడ్డు పనులను సంబంధిత కాంట్రాక్టర్ చే క్లియర్ ఉన్నచోట వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. ఇకనుంచి నెలకోసారి సమావేశాలు నిర్వహించాలని ప్రతి సమావేశంలో గత సమీక్షలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో క్విక్ గా అమలు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు.
జిల్లాలో ఉన్న ఏడు జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులలో సంయుక్త తనిఖీలు నిర్వహించి ప్రమాద ఘంటికల ప్రదేశాలను గుర్తించి తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అమలు చేయాలన్నారు. చెప్పాం చేశామన్న రీతిలో కాకుండా ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉండి ప్రాణ భద్రత కల్పించాలన్నారు. గుత్తేదారు సపోర్టు లేకపోయినా, నిధుల కొరత వున్నా తమ దృష్టికి తెస్తే రాష్ట్రస్థాయిలో సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బారికేడ్స్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాలలు, కళాశాలలు ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. 1033 హెల్ప్‌లైన్ బోర్డులు, %బాూ% బటన్ నొక్కడం, ప్రతి టోల్ ప్లాజా లో అంబులెన్స్ తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలన్నారు. ఆర్టీసీ బస్టాండు, ప్రభుత్వ సర్వజన వైద్యశాల తదితర ముఖ్య కూడలి రద్దీ ప్రదేశాల్లో రహదారుల ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్, ట్రాఫిక్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ ప్రధాన రహదారిలో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించడంతోపాటు స్పీడ్ బ్రేకర్ల ముందు, వెనుక భాగాల్లో పెయింటింగ్ వేయాలన్నారు. జిల్లాలో ఉన్న నలుగురు డిఎస్పీలు రోడ్డు ప్రమాదాలకు సంబంధించి హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు పరిహారం చెల్లింపుపై ఆర్డీఓలతో సమన్వయం చేసుకొని నివేదికలు ఇవ్వాలన్నారు.

# కాపర్ వైర్ దొంగతనం చేసిన 06 మంది ముద్దాయిలు అరెస్ట్

## సుమారు 1,60,000/- రూపాయల విలువగల 240 కేజీ ల కాపర్ వైర్ స్వాధీనం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 17:**
నంద్యాల జిల్లా పాణ్యం మండలము, పిన్నాపురం గ్రామ శివార్లలో ఉన్న సోలార్ కంపెనీ లో దొంగతనం చేసిన ముద్దాయిలను పట్టుకొని వారి వద్ద నుండి సుమారు ఒక లక్ష అరవై వేల రూపాయల ( రు 1,60,000/- ) విలువైన సుమారు 240 కేజీ ల కాపర్ వైర్ ను, ఒక ఆటో, నాలుగు సెల్ ఫోన్లు రికవరీ చేసిన పాణ్యం పోలీసులు.

1) తలారి మహేంద్ర, పిన్నాపురం గ్రామము, పాణ్యం మండలము.
2) పోలూరు ఎల్లయ్య పిన్నాపురం గ్రామము, పాణ్యం మండలము.
3) శీలం మహేశ్ పిన్నాపురం గ్రామము, పాణ్యం మండలము
4) షేక్ ఫరూక్, విసి కాలనీ నంద్యాల టౌన్.
5) ఇండ్ల మధు ప్రసాద్, చుక్క పేట, నంద్యాల టౌన్
6) షేక్ అక్బర్ బాష, నందమూరి నగర్. నంద్యాల మండలము.

09.12.2024 వ తేదీన రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పాణ్యం మండలము, పిన్నాపురం గ్రామ శివార్లలో ఉన్న సోలార్ కంపెనీ ఆవరణములో సోలార్ పానెల్ లకు చెందిన సుమారు 3200 మీటర్ల కాపర్ కేబుల్ ను గుర్తుతెలియని వ్యక్తులు కత్తిరించి దొంగలించుకొని పోయినారని కొలిమ మన్సూర్ స్టోర్ మేనేజర్, వారి కంపెనీ, పిన్నాపురం గ్రామము, పాణ్యం మండలం, నంద్యాల జిల్లా అను వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాణ్యం పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి కేసు నమోదు చేసినారు.
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అత్యంత ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న సోలార్ ప్రాజెక్ట్ లో దొంగలించబడిన కాపర్ వైర్ కేసు దర్యాప్తు విషయంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆదేశాలమేరకు మరియు నంద్యాల డీఎస్పీ శ్రీనివాస రెడ్డి సూచనలు మరియు సలహాల మేరకు పాణ్యం సిఐ వి. కిరణ్ కుమార్ రెడ్డి మరియు పాణ్యం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి మరియు వారి సిబ్బంది కలసి కేసును పూర్తిగా విచారించి ముద్దాయిలను పిన్నాపురం గ్రామము ఊరి బయట వాటర్ ట్యాంక్ దగ్గర మారెళ్ల భూపాల్ గడ్డి వామి వద్ద పై తెలిపిన ముద్దాయిలను పట్టుకుని ఏ-1 టు ఏ-3 లను విచారించగా, సదరు వ్యక్తులు 09.12.2024 వ తేది రాత్రి పిన్నాపురం గ్రామము శివార్లలో ఉన్న సోలార్ ప్రాజెక్టు లోకి ప్రవేశించి, అక్కడ సోలార్ ప్లేట్లకు ఉన్న కాపర్ కేబుల్ వైరును కత్తిరించి సుమారు 3200 మీటర్ల వైరును దొంగలించి, సదరు వైరును కాల్చగా వచ్చిన సుమారు 240 కేజిల కాపర్ వైరును నంద్యాల కు చెందిన ఏ4 నుండి ఏ6 ముద్దాయిలకు రు 1,60,000/- లకు అమ్మినారు. సదరు కాపర్ వైరును 21 టిఎక్స్ 3998 ఆటోలో నంద్యాలకు తీసుకొని పోతుండగా సదరు సమాచారం తెలుసుకున్న పాణ్యం ఎస్సై వారి సిబ్బంది తో పట్టుకొని వారి వద్ద ఉన్న సుమారు 240 కేజీ ల కాపర్ వైరును, ముద్దాయిలు నేరము చేయడానికి ఉపయోగించిన AP 21 టిఎక్స్ 3998 నంబర్ గల ఆటో ను మరియు 4 సెల్ ఫోన్ లను అరెస్ట్ చేసి స్వాధీనంలోకి తీసుకున్నారు.

స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు
1). సుమారు 3200 మీటర్ల కాపర్ కేబుల్ ను కాల్చగా వచ్చిన సుమారు 240 కేజీ ల కాపర్ వైరును,
2) ఏపీ 21 టిఎక్స్ 3998 ఆటో
3). 4 సెల్ఫోన్లు

ఈ కేసులో ముద్దాయిలకు సస్పెక్ట్ షీట్ ఓపన్ చేసి వారిపై నిఘా ఉంచబడును. కావున సోలార్ కంపెనీకి చెందిన కేబుల్ లు కానీ ఐరన్ మెటీరియల్ కానీ దొంగతనము చేసినచో చట్టపరమయిన చర్యలు తీసుకుంటామని పాణ్యం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపినారు.

# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించండి

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.






ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 17:
ఎస్‌సి, బిసి ఇతర సంక్షేమ వసతి గృహాల్లో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి చేపట్టాల్సిన మౌలిక వసతుల ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత సంక్షేమ అధికారులు, ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 37 ఎస్‌సి, బిసి ఇతర సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించి పనులు ప్రతిపాదించి పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేసుకోవాలని సంబంధిత సంక్షేమ అధికారులు, ఇంజనీర్లను ఆదేశించారు. వసతి గృహాల్లో నీటి సౌకర్యం ఉన్న మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, మస్కిటో నెట్ లు, విద్యుత్ పరికరాలు, తలుపుల మరమ్మతులు, పై కప్పు లీకేజీ, ఫ్లోరింగ్, ప్రహరీ గోడలు తదితర పనులకు ప్రభుత్వం 8.29 కోట్ల రూపాయలను విడుదల చేసిందన్నారు. ఈ మేరకు సంబంధిత ఇంజనీరింగ్, సంక్షేమ అధికారులు సంక్షేమ వసతి గృహాల్లో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఎస్టిమేట్లు తయారుచేసి పరిపాలన ఉత్తర్వులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆన్లైన్లో సంబంధిత పనులకు టెండర్లు పిలిచి పనులు అప్పగించి జనవరిలో పనులు ప్రారంభం కావాలన్నారు. చేపట్టిన మౌలిక వసతుల పనులన్నీ ఫిబ్రవరి నెలాఖరిలోపు పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. పూర్తి చేసిన పనులన్నింటికీ మార్చి 1 లోపు బిల్లులు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, ట్రైబల్ వెల్ఫేర్, ఏపీఈడబ్ల్యూఐడిసి, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, సమగ్ర శిక్ష అభియాన్ ఇంజనీర్లు, వసతి గృహాల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల పుట్టినరోజు వేడుకలు



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 17: నంద్యాల టౌన్ అధ్యక్షులు ఆఫీస్ నందు వైఎస్ షర్మిల 51వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా కేకు కట్ చేసి న అధ్యక్షులు దాసరి చింతలయమాట్లాడుతూ ఆమె తండ్రి వైఎస్ రాజశేఖరెడ్డి కాంగ్రెస్ పార్ట్ లో ముఖ్య మంత్రి గా అనేక పదవులు చేసిఅనాడు పాదయాత్ర చేసి పార్ట్ ని అధికార ము లోకి తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది ఈనాడు ఆయన కుమార్తె పీసీసీ అధ్యక్షురాలు గా కాంగ్రెస్ పార్ట్ లో అందరినీ కలుపుకొని పోతు ఆనాటి ముఖయమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుతని తపులను ఎత్తి చూపుతూ నేటి తెలుగు దేశం పార్టీ నేతలు చేస్తున్న తాపులను కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలియపరుస్తూ వారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతు అనేక ఉద్యమాలు చేస్తురాయలసీమ లో అనేక పరిశ్రమలు నెలకొల్పాలనే ఈ ప్రభుత్వాన్ని విమర్శ సితు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయింత వరకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ సందర్భంగా ఆమె జన్మ దినోత్సవం పేద మహిళా కు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ ము లోటౌన్ అధ్యక్షులు దాసరి చింతలయా జాజర్ రవి అబ్రహం పాల మా బు హమాద్ సలాం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఒలింపియాడ్‌లో రాష్ట్రస్థాయి 3వ ర్యాంక్ సాధించిన శాంతినికేతన్ విద్యార్థులు



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 17:
గత నెల నవంబర్ లో జరిగిన రామానుజన్ గణిత మహోత్సవ ఒలింపియాడ్ పరీక్షలో నంద్యాల క్రాంతి నగర్ యందలి శాంతినికేతన్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి 3వ ర్యాంక్‌ను సాధించి సత్తా చాటారు. 7వ తరగతి విద్యార్థి సి.పవన్ కుమార్ మరియు 9వ తరగతి విద్యార్థి డి. పవన్ కుమార్ ఈ ప్రతిభను ప్రదర్శించారు. ఈ గొప్ప విజయానికి గుర్తుగా జిల్లా విద్యా అధికారి శ్రీ జనార్ధన్ రెడ్డి మరియు స్కూల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, వారికి పతకాలు, జ్ఞాపికలు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. పాఠశాల చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కృషిని ప్రశంసించి , మరింత ఉన్నత స్థాయిలో ప్రతిభను చూపాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఘనత స్కూల్‌కు గొప్ప పేరు తీసుకువచ్చిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శారదా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విజయశీల విద్యార్థులందరికీ ఉపాధ్యాయులు మరియు లితల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను పరిష్కరించండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్17:
నంద్యాల జిల్లాలో గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు గత 32 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. గిరిజన గురుకుల పాఠశాలలో గత 10, 15 సంవత్సరాల నుంచి అవుట్సోర్సింగ్ విధానంలో గిరిజన విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ ఉన్నారు. అయితే విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులకు జీతాలు పెంచక అతి తక్కువ జీతాలతో 10900 రూపాయలతో జీవనం సాగిస్తున్నారు. పెరిగిన ధరలతో కుటుంబ పోషణ భారంగా మారిందని గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు నంద్యాల జిల్లా కలెక్టర్ ద్వారా తమ సమస్యను విద్యాశాఖ మంత్రి మరియు గిరిజన శాఖ మంత్రి కి తమ న్యాయమైన సమస్యలు అవుట్సోర్సింగ్ విధానం నుంచి కాంట్రాక్టులకు మార్పు చేయాలని అలాగే 2022 పిఆర్సి ప్రకారం జీతాలు చెల్లించాలని అలాగే ఉద్యోగ భద్రత కూడా కల్పించాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జిల్లా అధ్యక్షులు ఏం రవీంద్ర నాయక్ మరియు పాణ్యం, మహానంది గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సాయం అందించండి

## నిర్మలకు పయ్యావుల వినతి

న్యూఢిల్లీ,ఆంధ్ర ప్రగతిడిసెంబర్ 17:
ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సాయం అందించాలని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఈ మేరకు దిల్లీలో కేంద్ర మంత్రి నిర్మాలా సీతారామన్‌తో పయ్యావుల కేశవ్ భేటీ అయ్యారు. గత ఐదేళ్లలో 93 కేంద్ర పథకాలు రాష్ట్రంలో అమలు చేయలేదని సీతారామన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ పథకాలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని.. 73 కేంద్ర పథకాలను పునరుద్ధరించినట్లు చెప్పారు. రాష్ట్ర వాటా ఇచ్చిన పథకాలకు కేంద్ర నిధులు ఇవ్వాలని కోరారు. పెండింగ్ నిధులను కూడా వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన ప్రాంతాలకిచ్చే ప్రత్యేక గ్రాంట్ పెండింగ్ నిధులు ఇవ్వాలన్నారు.



# పట్టణ /గ్రామ శివారు ప్రాంతాలలో డ్రోన్ల ద్వారా ప్రత్యేక నిఘా..!

**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతరం పోలీసు నిఘా ఉంటుంది.**

**-ప్రతిరోజూ వివిధ ప్రాంతాలలో ఈ తరహా దాడులు నిర్వహించడం జరుగుతుంది.**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 17: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు వెలుగోడు పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణంలో నేర నివారణే లక్ష్యంగా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా పట్టణ శివారు ప్రాంతాలలో డ్రోన్ కేమరాల ద్వారా నిఘా పెట్టి భహిరంగంగా మద్యం సేవించే వారిని గుర్తించి పలువురిపై కేసులు నమోదు చెయ్యడం జరిగింది. జిల్లాలో నేరాలను నియంత్రించుటకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేస్తున్నామని, చట్టవ్యతిరేక కార్యకలాపాల పై , బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారి పై నిరంతరం పర్యవేక్షణ నిఘా కొనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# సాగునీటి సంఘాల ఎన్నికల్లో మంత్రి ఫరూక్ పట్టు





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 17: సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీల (డీసి లు ) ఎన్నికల్లో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నేతృత్వంలో టిడిపి మద్దతుదారుల హవా.. నంద్యాల నియోజకవర్గ పరిధిలోని 4 డిస్ట్రిబ్యూటరీ కమిటీల అధ్యక్షులుగా టీడీపీ మద్దతుదారులు ఎన్నికైనారు. నంద్యాల నియోజకవర్గంలోని 4 డీసి లకు నంద్యాల మండలం నుంచి అధ్యక్షులుగా చాబోలు ఇలియాస్, ఫయాజ్ లు, గోస్పాడు మండలం నుంచి అధ్యక్షులుగా తెల్లపూరి తులసీశ్వరరెడ్డి, ఒంటెలగల భాస్కర్ రెడ్డిలు ఎన్నికైనారు . ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి.




ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 17: గ్రామాల్లో జరిగే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ రమాదేవి బొల్లవరం లో జరిగిన రెవెన్యూ సదస్సులో రైతులను కోరారు. భూ సమస్యలు ,భూ వివాదాలు పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. ఆన్లైన్లో విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, ఒక సర్వే నెంబర్ బదులు మరో సర్వే నెంబర్, పట్టా భూముల్లో మార్పులు చేర్పులు, చుక్కల భూములు, డి పట్టాలకు సంబంధించిన వాటికి సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే స్పష్టమైన ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఇక్కడ పరిష్కారం కాని వాటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని పోయి పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుబ్బారావు, ఆయా గ్రామాల విఆర్ఓ లతోపాటు గ్రామ టిడిపి నాయకులు కిలారి వెంకటేశ్వర్లు, గడ్డం రాముడు పాల రామకృష్ణుడు, ఎర్రం శెట్టి నాగిశెట్టి రైతులు పాల్గొన్నారు.

## ఏపీలో డోలీల మోతకు చెక్ పెట్టేందుకు పవన్ ప్రయత్నాలు

(మొదటి పేజి తరువాయి) పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలలోని మారుమూల గిరిజన గ్రామాలకు కూడా పక్కా తారు రోడ్లు నిర్మించేందుకు ఏపీ సీఎం చంద్రబాబుతో పవన్ చర్చలు జరిపారు. అందుకు చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. తొలి దశలో ఆ జిల్లాల్లో 9 రోడ్ల నిర్మాణం జరపాలని అధికారులకు చంద్రబాబు, పవన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారులకు గిరిజన గ్రామాల రహదారులను అనుసంధానించేందుకు దాదాపు 50 కోట్ల రూపాయల విలువైన పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం తాజా నిర్ణయంతో గిరిజనులకు డోలీ మోత నుంచి త్వరలోనే విముక్తి లభించనుంది. సరైన రహదారి లేక వాగులు, వంకలు దాటుకుంటూ కాలినడకన డోలీలో రోగులను మోసుకువెళుతున్న క్రమంలో ఎంతోమంది గిరిజనులు సకాలంలో వైద్యం అందక మృతి చెందిన ఘటనలు అనేకం ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 499 గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. ఈ నెల 20న పార్వతీపురం మన్యం జిల్లాలోని గిరిజన గ్రామంలో రోడ్ల పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. రాబోయే ఐదేళ్లలో అన్ని గిరిజన గ్రామాలకు రోడ్లు వేయాలన్న లక్ష్యంతో చంద్రబాబు, పవన్ ముందుకు వెళుతున్నారు.

# హైందవ శంఖారావానికి అర్చక సమాఖ్య మద్దతు.!

**-విశ్వ హిందూ పరిషత్.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 17: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దేవాలయాలపై , అర్చకులపై జరుగుతున్న వివిధ రకాల దాడుల నేపథ్యంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్చక పురోహిత సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల నుండి వివిధ ఆగమ శాస్త్రాలకు సంబందించిన 150 మంది అర్చక పురోహితులు పాల్గొన్నారు. ఈ సందర్భమగా ముఖ్య వక్త ఆంధ్రప్రదేశ్ అర్చక పురోహిత ప్రముఖ్ శివ శంకర్ మాట్లాడుతూ నెలకు రెండు సార్లు దేవాలయం కేంద్రంగా హారతి కార్యక్రమం ద్వారా ఆ దేవాలయ పరిధిలో భక్త మండలిని ఏర్పాటు చేసి దేవాలయ ఆలనా పాలనా చూడాలన్నారు. అర్చక సంఘాల పెద్దలు మాట్లాడుతూ వివిధ రకాల సమస్యలు విశ్వ హిందూ పరిషత్ దృష్టికి తీసుకురాగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి పరిష్కార మార్గాలను ఆలోచిస్తామని జిల్లా అధ్యక్షులు బుగ్గన చంద్ర మౌళీశ్వర రెడ్డి అన్నారు. 5 జనవరి 2025 నాడు జరగబోయే హైందవ శంఖారావం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఇదేనని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రం విష్ణువర్ధన్ రెడ్డి , బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ , అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటపాడు శ్రీనివాసులు , కాకరవాడ వెంకట సుబ్బయ్య ,కరణం సుధీంద్ర , ఆర్.ఎస్.ఎస్ రాం ప్రసాద్ , నాగరాజు , శివ , కమ్మయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాల మహిళా వైద్యుల ఆధ్వర్యంలో ఆరోగ్యం పై కళాశాల స్థాయి క్విజ్ పోటీలు.!

**-ప్రథమ స్థానం: శాంతిరాం ఫార్మసీ కళాశాల. -ద్వితీయ స్థానం: రామకృష్ణ డిగ్రీ కళాశాల.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 17:

భారతీయ వైద్య సంఘం నంద్యాల మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రామకృష్ణ పీజీ కళాశాల ఆడిటోరియంలో కళాశాలల స్థాయిలో ఆరోగ్యం, వైద్యం పై బాలికలకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో, కార్య దర్శి డాక్టర్ అనూష సహకారంతో నిర్వహించిన ఈ క్విజ్ పోటీలలో శాంతిరాం ఫార్మసీ కళాశాల, రామకృష్ణ డిగ్రీ కళాశాల, ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల, ఎస్విఆర్ ఇంజనీరింగ్ కళాశాల, నేషనల్ డిగ్రీ కళాశాల, రావుస్ జూనియర్ కళాశాలలకు చెందిన ఆరు బాలికల జట్లు పాల్గొన్నాయి. డాక్టర్ కల్పన,డాక్టర్ సౌజన్య, డాక్టర్ అనూష, డాక్టర్ శశి కిరణ్,డాక్టర్ శిల్పా వివిధ రౌండ్లకు క్విజ్ మాస్టర్లు గా,రౌండ్ కు 12 ప్రశ్నలు చొప్పున నాలుగు రౌండ్లు, ఒక రాపిడ్ ఫైర్ రౌండ్ నిర్వహించిన ఈ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన శాంతిరాం ఫార్మసీ కళాశాల, ద్వితీయ స్థానం సాధించిన రామకృష్ణ డిగ్రీ కళాశాల జట్లకు ట్రోఫీలు, పాల్గొన్న ఆరు జట్ల సభ్యులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు డాక్టర్ వసుధ, మహిళా వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ సరిత, డాక్టర్ ప్రసన్న,డాక్టర్ శిల్ప, డాక్టర్ శశికిరణ్, పోషకాహార నిపుణురాలు తేజస్విని, కళాశాల అధ్యాపకులు లలితా సరస్వతి అధిక సంఖ్యలో కళాశాలల విద్యార్థినిలు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నంద్యాల వైద్యులు సేవా కార్యక్రమాల్లో రాష్ట్రంలోనే ముందు స్థానంలో ఉన్నారని ప్రత్యేకించి మహిళా వైద్యులు ఇటీవల కాలంలో వివిధ విద్యాసంస్థలలో వైద్య అవగాహన సదస్సులు నిర్వహించడం, అటవీ ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించడం ప్రశంసమనీయమని కొనియాడారు. డాక్టర్ కల్పన, డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు ,డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ వైద్యులు సామాజిక బాధ్యతలో భాగంగా సామాజిక సేవ, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని ప్రజలతో మమేకం కావడమే తమ లక్ష్యమని అన్నారు. విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన కల్పించడం ద్వారా వారు తమ కుటుంబాలలో, చుట్టుపక్కల ఉన్న ప్రజలలో ఆరోగ్య జాగ్రత్తలపై వివరించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ అండ్ స్ట్రీట్ లైటింగ్

# కార్మికుల సమస్యలపై మంత్రికి వినతి



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 17: నంద్యాల మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగంలోని వాటర్ వర్క్స్ %ఢ% స్ట్రీట్ లైటింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ కే మహమ్మద్ గౌస్ జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు,సిఐటియు జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం తో పాటు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయ్య, భాస్కరాచారి వీరితో పాటు నాయకులు రామకృష్ణ, , వేంకటేశ్వర శర్మ, అదం, వెంకటరమణ ,పవన్ , కరీముల్లా,సిద్దయ్య, నాగేశ్వరరావు, బాలదుర్గన్న మరియు రామాంజనేయులు మరో 60 మందికి పైగా కార్మికులు పాల్గొనడం జరిగింది.(1) జి.ఓ.యం.యస్.నెం.7, తేది: 17-1-2022 ప్రకారం మున్సిపల్ ఆఫీస్ నందు పనిచేస్తున్న కాంట్రాక్టు కంప్యూటర్ ఆపరేటర్లకు సెమి స్కిల్డ్ వేతనము ఇచ్చు విధంగా కనీస విద్యా అర్హత మరియు సీనియారిటి ప్రాతిపదికన అర్హత కలిగిన ఔట్ డోర్ సిబ్బంది అయిన కాంట్రాక్టు నాన్ పి. హెచ్. సిబ్బందికి కూడా అదేవిధంగా స్కిల్డ్ మరియు సెమి స్కిల్డ్ వేతనములు చెల్లించవలెను.(2) బి. తులసిరామ్ మధు, పి.బసవయ్య మరియు పి. రాజశేఖర్ అను చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగము ఇప్పించాలి. (3) జి.ఓ.యం.యస్.నెం.36 ప్రకారం పి.హెచ్. కార్మికులకు ఇచ్చు విధంగా ఇంజనీరింగ్ విభాగంలోని నాన్ పి. హెచ్, కార్మికులకు కూడా రూ.21,000/-ల ప్రకారం వేతనం ఇప్పించుటకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సిఫారసు చేయవలసినదిగా కోరుచున్నాము.(4) మున్సిపల్ ఇంజనీరింగ్ కాంట్రాక్టు/ అవుట్ సోర్సింగ్ కార్మికులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయించాలి. నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ అజెండా నందు ఆమోదము పొందిన చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యుల గురించి మరియు కనీస విద్యా అర్హత సీనియారిటి వున్న 15 మంది కార్మికుల జాబితాను కూడా ముందస్తు ఆమోదము తెలిపియున్నందున ఈ రెండింటిని శ్రీయుత జిల్లా కలెక్టర్, నంద్యాల వారికి పంపించి ఆమోదము ఆ తదుపరి శ్రీయుత మేనేజింగ్ డైరక్టర్, ఆప్కాస్, విజయవాడ వారికి పంపుటకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా కోరారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు నైటౌట్ అలవెన్స్ మంజూరు

**గత వైసీపీ సర్కారు హయాంలో ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం**

**నైటౌట్ అలవెన్స్ తొలగింపు**

**సీఎం చంద్రబాబు ఆదేశాలతో నైటౌట్ అలవెన్స్ పునరుద్ధరణ**

**వేతనంతో కలిపి ఇచ్చేలా జీవో జారీ**



ఆంధ్ర ప్రగతి, డిసెంబర్ 17: ఏపీ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. తాజాగా ఆర్టీసీ ఉద్యోగులకు నైటౌట్ అలవెన్సులు మంజూరు చేసింది. రోజుకు రూ.150 నైటౌట్ అలవెన్స్ ఇచ్చేలా జీవో విడుదల చేసింది. ఇకపై ఆర్టీసీ ఉద్యోగులు వేతనంతో కలిపి నైటౌట్ అలవెన్స్ కూడా అందుకోనున్నారు.

గతంలో వైసీపీ సర్కారు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసింది. ప్రభుత్వంలో విలీనం చేశాక నైటౌట్ అలవెన్స్ ను తొలగించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్టీసీపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారు. చంద్రబాబు ఆదేశాల మేరకు ఆర్టీసీ తన ఉద్యోగులకు నైటౌట్ అలవెన్స్ చెల్లించనుంది.

జీవో విడుదల నేపథ్యంలో, ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపాయి. అరియర్స్ కూడా ఇవ్వాలని ఎన్ఎంయూఐ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.